REGD. NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

శుక్రవారం 28-9-62

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 39

## చిత్తూరు అపశకునం!

"చిత్తూరు ఎన్నికలనుండి శ్రీ వెంకటేశ్వరుని సన్నిధికిపోయి, ఎప్పటివలె, పవిత్రూపాయల కాగితాన్ని హుండీలో వేయబోగా అది నీటిలో పడిపోయింది. అప్పుడే అనుకున్నాను—చిత్తూరు ఎన్నికలో పెట్టే ధనమంతా గంగపాలని! కాంగ్రెస్ అభ్యర్థిని విరమింపచేయాలనే సంకల్పంగూడా కలిగింది. కాని అప్పటికే నామినేషను గూడా వేయబడివుండుట అది సాధ్యంగాలేదు" —తిరుపతిలోని రుయాహాస్పిటల్ ప్రారంభోత్సవసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగభాగం.

# శ్రీ మల్లిపూడి పళ్లంరాజు అస్తమయం

## ఆంధ్రకాంగ్రెస్ ప్రముఖుడు : దేశభక్తుడు : అటవీశాఖామాత్యుడు

### హృద్రోగంతో హైద్రాబాదు ఆస్పత్రిలో కనుమూత

ఆంధ్రకాంగ్రెస్ ప్రముఖుడు, అటవీశాఖామాత్యులు శ్రీ మల్లిపూడి పళ్లంరాజు నేటి (28 తేది) తెల్లవారుఝామున 2-20 గంటలకు హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్లో దివంగతులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. గుండె పోటుతో శ్రీ పళ్లంరాజు సోమవారంనాడు హాస్పిటల్‌లో చేర్చబడినారు. శ్రీ పళ్లంరాజుగారి వయస్సు 63 సంవత్సరాలు.



శ్రీ పళ్లంరాజు మరణవార్త విని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రభృతులు హాస్పిటల్‌కుపోయి వారి మృతదేహాన్ని దర్శించారు. వారి భౌతికకాయం హాస్పిటల్‌నుండి వారి నివాసానికి తీసుకపోబడింది. ఈరోజు సాయంకాలం 6 నుండి 8 గంటలవరకు వారి భౌతికకాయాన్ని ప్రజలు దర్శించే యేర్పాటుచేయబడుతున్నది. హైదరాబాదులో ఈ రాత్రికే వారి అంత్యక్రియలు జరుగగలవు.

శ్రీ పళ్లంరాజు తూ. గోదావరిజిల్లా వాసి. జననం 1899 ఏప్రిల్ 25. కాలాంతరం గ్రామమునసబు పుద్యోగమునుచేస్తూ దానినివదలి స్వాతంత్ర్యోద్యమంలోనూకి కీ. శే. బులుసు సాంబమూర్తి, కళా వెంకటరావుగారల సహచరుడుగా పనిచేసినవ్యక్తి. జిల్లా కాంగ్రెసు కార్యదర్శిగా, అధ్యక్షుడుగా, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా పనిచేసినవారు. కాంగ్రెస్ ఉద్యమాలలో అనేకపర్యాయములు కారాగారవాసాన్ని అనుభవించినవారు. 1937 నుండి 1939 వరకు, 1946 నుండి 1952 వరకు, ఆ పిమ్మట 1955 నుండి శాసనసభ్యులుగా వుంటున్నారు. 1960 లో శ్రీ దామోదరం సంజీవయ్యగారిచే మంత్రిగా వరింపబడి, ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షతను స్వీకరించుటకు మంత్రిత్వానికి

—కొరకు 7 వ పేజీలో

# ఆంధ్రరాజధానిలో సాంస్కృతిక సమారాధనలు

## గురిజాడ శత జయంతి : నటకావతంసుని షష్టిపూర్తి

ఆంధ్రరాజధాని నగరం హైదరాబాదులో యీ వారం రెండు సాంస్కృతిక సమారాధనలు జరిగాయి. ఒకటి శ్రీ బూర్గులవారి మాటల్లో "ఆచంద్రార్క కీర్తిచంద్రులు గురజాడ మహాకవి" శతజయంతి. రెండవది నటకావతంస పద్మశ్రీ స్థానంవారి షష్టిపూర్తి ఉత్సవాలు.

### నిర్వాహకులను 'గాంధీజీ' ఆవహించాడా?

(మా హైదరాబాదు విలేఖరి)

శుక్రవారంనాడు సాయంత్రం రవీంద్ర భారతిలో, అత్యంత నిరాడంబరంగా, నిండు శక్తితో నవయుగకర్త గురజాడ అప్పారావు శతజయంత్యుత్సవాలు ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాలను శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు వర్ణించినట్లు రాష్ట్రపెద్ద, రాజనీతికోవిదుడు, బహుభాషాపారంగతుడునై ఆకారంలో "చిన్న మనిషి" అయిన శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభించారు. యీ గురజాడ మహాకవి శతజయంత్యుత్సవాలను ప్రభుత్వము, ప్రజలుకలిసి, వివిధ ఆంధ్ర నగరాలలోను, రాష్ట్రేతర పట్టణాలలోను యీ సంవత్సరకాలం జరుపుకుంటారు.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వముల సహాయంతో, ఒక ఆంధ్రమహాకవికి, నవయుగ కర్తకు ఆంధ్రరాజధాని నగరంలో యింత పెద్దయెత్తున మహోత్సవం జరగటం ఇదే ప్రప్రథమమని శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు తమ స్వాగత ప్రసంగంలో ప్రకటించారు.

ప్రజలు, ప్రభుత్వము కలిసి జరిపించే యీ వుత్సవాలు అత్యంత జనరంజకము అగుననుటలో తమకేలాంటి సందియము లేదని శ్రీ బూర్గులవల్కారు.

శ్రీ గురజాడవారు, తల్లిగర్భమునుండి 7 వ నెలలోనే యీ భూమిమీద పడటం వల్ల, ఆయన తల్లిదండ్రులు ఆబాలుని గురించి మొదట "ఆతురత" చెందారట. శ్రీ బూర్గులవారు తమవ్యాసంలో తెల్పినట్లు తల్లిదండ్రులకేగాక, అందరికీ ఆతురత కల్గించేరీతి అత్యుతుడుగనే ఆయన ప్రయాణ పెట్టుకొన్నారు.

గురజాడవ్రాసిన రచనలు అశేషం లేకపోవచ్చు. కాని కన్యాశుల్కము నాంది ప్రస్తావకుడు అయిన యీ బుద్ధిజీవి, శాంతి

—కొరకు 12 వ పేజీలో



### "ఒకేజన్మలో రెండు జన్మల సార్థకతను సాధించిన సార్థకజీవి శ్రీ స్థానం"

(మా హైదరాబాదు విలేఖరి)

గురజాడ శత జయంతి వేడుకన్ను జరుగుతూ, సూక్ష్మంలో మోక్షం అన్నట్లు స్వల్ప వ్యయంతోనే, మహాడంబరంగామన నటకావతంసుడు శ్రీ స్థానం షష్టిపూర్తి జరిగింది గత ఆదివారంనాడు అదే రవీంద్ర భారతిలో.

ఆ ఉదయమే సన్మానసంఘ కార్యనిర్వాహకులలో ఒకరైన ఆ దారితో "అర్ప్యాలు"గురించి, స్టేజిఅలంకరణగురించి మాట్లాడుతూ "మనంనటులం బంగారంతో గాక, కాకిబంగారంతో, తక్కువ ఖర్చుతో, తళతళ మెరుపులు ఒలికించాలి" అని సూచించినట్లే జరిగింది ఆయనగారి షష్టిపూర్తి ఉత్సవం.

స్థానంవారి షష్టిపూర్తి ఉత్సవం ఉదయమే స్వగృహంలో వేదోక్త ఆశీర్వచనంతో ఆరంభమైంది.

పలువురుమిత్రులు, అభిమానులతోపాటు "జమీన్‌రైతు" ప్రతినిధిగూడా వారియింటికివెళ్లి జమీన్‌రైతు శుభాకాంక్షలను అందజేయడంతోనే, తెనాలి రామావిలాస నటలోపుంటూ నాటకవేషధారణను వృత్తిగా నిర్వహించుకొంటున్న కాలంలో, కస్తూరిదేవివిద్యాలయ సహాయార్థం బెంగుళూరు, మైసూరు రాష్ట్రాలలో, నాటకాలు ఆడినరోజులను ఒక్కసారి స్మృతిపథానికి తెచ్చుకొని శ్రీమతి పొణకా కనకమ్మగారి ఆరోగ్యంగురించి ప్రశ్నవేశారు. జమీన్‌రైతు నాయుడుగారు యీనాడు సజీవులైవుండకపోవడం "నా దురదృష్టం" అని విలపించారు.

—కొరకు 12 వ పేజీలో



## నిర్మల కాఫీవర్క్సులో

అన్నిరకముల ఫ్యాన్సీ సరకులు అతిసరసమైన ధరలకు లభించును.

— అంతేగాదు —

కమ్మని కాఫీపొడి
సువాసన వక్కపొడి
గూడ దొరకును.

నిర్మలా కాఫీ వర్క్సు,
ట్రంకురోడ్డు—నెల్లూరు.

గ్రామ్సు : నిర్మల. ఫోను : 280.

